
అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 17 మార్చి 2025 పేజీలు : 04


# సూర్య, చంద్ర ప్రభలపై శ్రీవారు




సూర్య ప్రభ వాహనం, చంద్రప్రభ వాహనంపై దర్శనమిస్తున్న నరసింహుడు

**కదిరి, మార్చి 16 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారు సూర్య, చంద్రప్రభ వాహనాలపై విహరించారు. ఆదివారం ఉదయం సూర్యప్రభ వాహనంపై తిరువీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. సంధ్య సమయంలో చంద్రప్రభపై విహరించారు. పగటికి అధిపతి సూర్యుడు, రేయికి రాజు చంద్రుడు రేయింబవళ్లు కాల దీలాలని, వాటితోపాటు సమస్త విశ్వానికి తానే అధిపతినని చాటి చెప్పే విధంగా లక్ష్మినరసింహుడు సూర్యప్రభ, చంద్రప్రభలపై దర్శనమిచ్చారు. ఉదయం నిత్య పూజ హోమం నిర్వహించి విద్యుత్ దీపాలు, రంగురంగు పూలతో అలంకరించిన వాహనాలను అధిరోహించిన శ్రీవారిని దర్శించుకోవడానికి అశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. శ్రీవారి ఉత్సవానికి ముందు భాగంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**నేడు మోహిని ఉత్సవం :**

నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం శ్రీవారు మోహిని అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ ఉత్సవాన్ని చూడటానికి తండోప తండాలుగా తరలి వస్తారు. స్వామివారి వెనుకభాగంలో ఉన్న వాలు జడ ఉత్సవం ప్రత్యేకం. కదిరి మల్లెలు ఈ ఉత్సవంలో గమగమలాడ నున్నాయి.






# ఎమ్మెల్యే పరిటాల సునీత భూ దోపిడీకి తెరదీశారు

**కోట్ల విలువైన భవనాలను కూల్చేశారు - 2000 కోట్ల విలువైన స్థలాలపై కన్ను - గత మూడు నాలుగు నెలల్లోనే పాపంపేట, నారాయణపురం వాసులకు వందలాది మందికి నోటీసులు - ఎమ్మార్వో మోహన్ ని అడ్డం పెట్టుకొని తతంగం నడుపుతున్నారు - వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ధ్వజం**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, మార్చి 16, ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం శివారులో పాపంపేట వద్ద సర్వేనెంబర్ 106లో 68 సెంట్ల స్థలంలో ఉన్న ఇళ్లను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రోద్బలంతో హైకోర్టు ఆదేశాలను ధిక్కరించి దౌర్జన్యంగా కూల దోసారని , జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, జిల్లా ఎస్పీ తదితర అధికారులు ఏం చేస్తున్నట్లు అని వైసీపీ నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ప్రశ్నించారు. జిల్లా కేంద్రమైన అనంతపురం శివారులో కోర్టుల ఆదేశాలను తుంగలోకి ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ కను సన్నల్లో ఇన్ని దురాగతాలు జరుగుతున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు తెలిసే జరుగుతున్నాయని ఆయన నిలదీశారు. ఇల్లు కూల్చివేతపై కంటెంట్ ఆఫ్ కోర్టు కింద మళ్లీ న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని ఆయన వెల్లడించారు.. ఆదివారం అనంతపురం వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి మాట్లాడారు. అనంతపురం శివారులో పాపంపేట వద్ద సర్వే నెంబరు 106 లో 68 సెంట్ల విలువైన స్థలంలో 40 ఏళ్లకు పైగా ఉన్న నివాసం ఉంటున్న వారిని బలవంతంగా ఖాళీ చేయించి ఇళ్లను కూల్చివేశారని, కోట్ల విలువైన స్థలాలను కాజేసేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత యత్నిస్తోందని ఆయన ఆరోపించారు.. దాదాపు 2000 కోట్ల రూపాయల స్థలాలను చేజిక్కించుకునేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అనంతపురం రూరల్ మండలంలో స్థలలపై అవగాహన ఉన్న ఎమ్మార్వో మోహన్ ను ఇక్కడికి పోస్టింగ్ వేపించుకొని తతంగం నడుపుతున్నారని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి విమర్శించారు. అనంతపురం రూరల్ మండలం పాపంపేట పరిధిలో గత మూడు నాలుగు నెలల్లో వందలాది మందికి నోటీసులు ఇచ్చారని, దాదాపు నూరు ఎకరాల సోత్రియం భూములకు సంబంధించి రెవెన్యూ అధికారుల ద్వారా నోటీసులు ఇప్పిచ్చారని ఆయన చెప్పారు. నారాయణపురం పరిధిలో కూడా శోత్రియం భూముల విషయంలో 400 మందికి నోటీసుకి ఇచ్చారని ఆయన వెల్లడించారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భూదోపిడికి తెర తీయడం వల్లే ఈ సంఘటనను చోటు చేసుకుంటున్నాయని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. అందులో భాగంగానే అనంతపురం నగరం శివారులో కళ్యాణ్ దుర్గం రోడ్లో రాజా హోటల్ దగ్గర సర్వేనెంబర్ 106లో 68 సెంట్లు స్థలంలో ఉన్న అన్యాయంగా భవనాలను కూల్చివేసి న్యాయస్థానాలు ఆదేశాలను పెడచెవిన పెట్టారని ఆయన విమర్శించారు. 150 మంది పోలీసులు , భారీగా రెవెన్యూ అధికారులు కలిసి జెసిబి లతో భవనాలను కూల్చివేశారని ఆయన ఆరోపించారు. ఒక 420 శ్రావణ్ కుమార్ తిమ్మిని బమ్మిని చేసి అధికారులను లోబరుచుకొని ఉన్నతాధికారులను, కోర్టులను తప్పుదోవ పట్టిస్తూ వచ్చాడన్నారు.. దీనికంతా శ్రావణ కుమార్ నడిపించాడని ఆయన ఆరోపించారు.. వైసీపీ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా శ్రావణ కుమార్ ఎన్నో ప్రయత్నాలు చేశాడని, నేను అడ్డుకుంటూ వచ్చారని, ఎమ్మెల్యేగా పరిటాల సునీత అయిన తర్వాత ఈ దురాగతానికి ఒడిగట్టాడని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వెల్లడించారు.. వైసీపీ ప్రభుత్వంలో నేను రాప్తాడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎమ్మార్వో గా ఇదే మోహన్ రావు, డిప్యూటీ తాసిల్దార్ గా లక్ష్మీనారాయణ రెడ్డి పనిచేశారని అని గుర్తు చేశారు.. అప్పట్లో ఈ అధికారులే ఇల్లు కూల్చివేసిన స్థలంపై,పాపంపేట, నారాయణపురం భూములపై నివేదికలు జిల్లా అధికారులకు ఇచ్చారని , అప్పుడు బాగున్నాయనిచ్చి ఇప్పుడు ఇలా చేయడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు.. మళ్లీ వైసీపీ ప్రభుత్వం రావడం ఖాయమని, బాధితులకు ఇల్లు కూల్చివేసిన స్థలాలను ఇప్పించడం ఖాయమని, ఇందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటావని ఆయన హెచ్చరించారు. పాపం పేటలో 106 సర్వే నంబర్ లో సహదేవ నాయుడు అనే వ్యక్తికి సంబంధించి 2023 లోనే ఇంజక్షన్ ఆర్డర్ ఉందని, ఈ భూ వివాదంలో 8 మంది సూట్లు పెండింగ్ లో ఉన్నాయని, పెండింగ్ సూట్ల స్థలాల విషయంలో జోక్యం చేసుకోవద్దని హైకోర్టు ఆదేశాలున్న ఎమ్మెల్యే పరిటాల సునీత అండదండలతో అధికారులు ఈ దురాగతానికి పాల్పడ్డారని ఆయన విమర్శించారు.పాపంపేట వద్ద దౌర్జన్యంగా ఇల్లు కూల్చివేసిన సంఘటనపై హైకోర్టును ఆశ్రయిస్తామని, బాధితులకు అండగా ఉంటామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి ఈశ్వరయ్య, జెడ్పిటిసి చంద్ర కుమార్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ బండి పవన్ కుమార్, వైఎస్ఆర్ సీపీ నాయకులు మాదన్న యాదవ్, గోపాల్ రెడ్డి, నాగార్జున, పాపంపేట వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మగ పిల్లలకు సంస్కారం నేర్పిద్దాం

**మహిళా దినోత్సవ సభలో మంత్రి సవిత - 25 మందికి మహిళా శిరోమణి అవార్డులు**



సభలో మాట్లాడుతున్న మంత్రి సవిత



మంత్రి సవితాను సన్మానిస్తున్న రచయితల సంఘం సభ్యులు

**పెనుకొండ, మార్చి 16 ప్రభాతవార్త**

ఆడపిల్లల రక్షణ, భద్రత కావాలంటే ముందుగా తల్లిదండ్రులు మగ పిల్లలకు తప్పకుండా సంస్కారం నేర్పించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత సూచించారు. ఆదివారం పట్టణంలోని మార్కెట్ యార్డులో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సవిత పాల్గొని, మాట్లాడుతూ మహి ళల రక్షణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. నేటి సమాజంలో బాలికలు, మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా అడ్డుకోవాలన్నారు. నేడు అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తుండడం అభినంద నీయమన్నారు. మహిళలను వేధించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మగ శిశువుకు జన్మనిచ్చిన ప్రతి తల్లి చిన్నప్పటి నుంచే వారికి సంస్కా రాన్ని నేర్పాలన్నారు. అప్పుడే స్త్రీల పట్ల సమాజంలో గౌరవభావం పెరుగుతుందన్నారు. జిల్లాలో మహిళా చైతన్యం, రక్షణ కోసం జిల్లా ఎస్పీ రత్న తీసుకుం టున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని కొనియాడారు. సభలోరాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత మాట్లాడుతూ పెనుకొండ ప్రాంతం మహిళా చైతన్యానికి పెట్టింది పేరు అని పేరన్నారు. ఎంతోమంది ధీర మహిళలు అనేక సంక్షోభాల్లో ధైర్యంగా ముందుకొచ్చి తమ కుటుంబాలకు అండగా నిలబడ్డారన్నారు. ప్రతి బాలిక విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు సామాజిక చైతన్యాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. నైతిక విలువలతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలను నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ ఆపద సమయాల్లో మహిళలు శక్తి యాప్ ను ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్ లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుంటే ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో అయినా శక్తి టీం సకాలంలో సంఘటన స్థలానికి చేరుకుని మహిళలను రక్షిస్తుందన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో బాలికలు, మహిళల భద్రత కోసం అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మహిళలను వేధిస్తే ఏ స్థాయి వారిపై నైనా కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. సభాధ్యక్షులు జాబిలి చాంద్ బాషా మాట్లాడుతూ ఆధునిక మహిళలు చరిత్రను తిరగ రాస్తారని, మహిళా లోకంలో మరింత ఆత్మస్థై ర్యం పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా రచయితల సంగం ఆధ్వర్యంలో ఇలాంటి చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నమన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తిని పెనుగొండ తో పాటు జిల్లాలోని మహిళలందరూ పెంపొందించుకోవాలని కోరారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో నిలిచిన మంత్రి సవిత, ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎస్పీ రత్న, ఆర్డిఓ సువర్ణ మొదలైన మహిళా మణులే నేటితరం మహిళలకు ఆదర్శమన్నారు. పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ మాట్లాడుతూ ధైర్యమే రక్షణ కవచంగా.. చదువే లక్ష్యంగా బాలికలు ముందడుగు వేయాలన్నారు. షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శిల్ప అనుపాటి మాట్లాడుతూ గొప్ప గొప్ప మహిళల స్ఫూర్తితో తమ జీవితాలను సగటు మహిళలు ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. మహిళలు, బాలికలకు చేయూతనందించేందుకు తమ ట్రస్ట్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జయ శ్రీ,, కోగి జై చంద్రారెడ్డి, ఎంక్యాప గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ కలీముల్లా, డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్, ఉమర్ ఫరూక్, పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి పొట్టిశ్రీరాములు

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**



పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రిసత్యకుమార్ యాదవ్, జనసేన చిలకంమధు

**ధర్మవరం, మార్చి 16, ప్రభాతవార్త**

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరనిరాహార దీక్ష చేపట్టిన చివరికి ప్రాణాలు సైతం త్యాగం చేసిప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పొట్టిశ్రీరాములని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భం గా స్థానిక పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఆదివారంమంత్రిసత్యకుమార్యాదవ్, జనసేన రాష్ట్రప్రధానకార్యదర్శిచిలకంమధుసూదన్రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన మహనీయుడన్నారు. తెలుగువారికి ప్రత్యేకంగా రాష్ట్రంఉండాలనే తపనతో పొట్టిశ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి చివరికి ప్రాణ త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రం సాధించి తెలుగువారి గుండెల్లో అమరజీవిగా నిలిచారన్నారు. శ్రీరాములు త్యాగం యువతకు ప్రేరణ అని, సమాజసేవకోసం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు సంధిరెడ్డి శ్రీనివాసులు,బీజేపీ పట్టణ, రూరల్ అధ్యక్షుడు జింకాచంద్ర, గొట్లూరు చంద్ర, మ దిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణయాదవ్, నాయకులు అంబటిసతీశ్ గుండా పుల్లయ్య, జింకారామాంజినేయులు, కంచం లీలావతి, క్రిష్ణాపురంజమీర్, నబీరసూల్, డోలారాజారెడ్డి, బిల్లేశీన, అంగజాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రిని ప్రపంచ పటంలో ఉండేలా చేయడమే నా లక్ష్యం

**- స్వామివారి భూమిని, హుండీ ఆదాయన్ని దోచేశారు - శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ భూములపై జె.సి ప్రభాకర్‌రెడ్డి ఫైర్**

**తాడిపత్రిటౌన్, మార్చి 16 ప్రభాతవార్త**

యాడికి మండలాన్ని ప్రక్షాళన చేసి తీరుతానని తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. యాడికి మండల కేంద్రంలోని శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి భూముల ఆక్రమణలపై జె.సి ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు. 1100 ఎకరాల భూమి అన్యక్రాంతం అయిందని స్వామివారి భూమిని, స్వామివారి హుండీ ఆదాయన్ని దోచేశారని జె.సి ప్రభాకర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. ఆదివారం స్థానిక నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ యాడికిలో బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేసిన యాడికి ప్రజలకు యువకులకు తాను ఎల్లప్పుడూ రుణపడి వుంటానన్నారు. యాడికి శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయానికి సంబంధించి 1100 ఎకరాల భూమి అన్యక్రాంతం అయిందని స్వామివారి భూమిని, స్వామివారి హుండీ ఆదాయన్ని దోచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొద్దిరోజులు పోతే స్వామిని కూడా దోచేస్తారని ఇకమీదట ఇలాంటివి జరగనివ్వనని ఏప్రిల్‌లో పూర్తిస్థాయిలో యాడికి శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయ బాధ్యతలు తీసుకుంటానని అందరు సహకరిస్తే ఆలయ ప్రెసిడెంట్‌ను అవుతానని ఎవరి ఇంటి ముందు చెత్త వాళ్ళు ఊడ్చి పడేస్తే యాడికి మరింత బాగుంటుందని, రండి అంతా కలిసి ఏకమై యాడికిని పరిశుభ్రంగా వుంచుదామన్నారు. నిన్ననే మంత్రి నారా లోకేష్ తాడిపత్రిని తాడిపత్రి మున్సిపాలిటీ గురించి చెప్పడం చాలా సంతోషం అనిపించిందన్నారు. తాడిపత్రిని ప్రపంచ పటంలో వుండేలా చేయడమే నా లక్ష్యమన్నారు. యాడికి అభివృద్ధి కోసం నాతో పాటు కలిసి నడవాలని, జోలే పట్టి యాడికిని అభివృద్ధి పరుస్తామన్నారు. వచ్చే ఏడాది శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయం సొంత డబ్బులతో బ్రహ్మోత్సవాలు జరిగేలా చూస్తామన్నారు. స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఎవరిని డబ్బులు అడగాల్సిన అవసరం లేకుండా చేస్తానన్నారు. యాడికిలో నీటి కొరత లేకుండా చేస్తానని ఈ రోజు జె.సి అంటే ఏపి, తెలంగాణలో అందరికీ తెలుసు ఏం చేస్తాడు అన్నది. ఎవరు ఇంట్లో నుండి చెత్త బయటకు వేయకూడదని మీ ఇంటి వద్దకే బండ్లను పంపించే మార్గం చేస్తానన్నారు. ఇంటి వద్దనే చెత్త సేకరిస్తారన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని అందరూ చేయి చేయి వేస్తే యాడికిని మరింత అభివృద్ధి చేయవచ్చన్నారు. మొన్ననే తిమ్మాపురం అనే గ్రామాన్ని అభివృద్ధి చేశామని వెళ్లి చూడాలని అభివృద్ధి అంటే ఏంటో అక్కడ కనిపిస్తుందన్నారు. ప్రజల కోసం ఎంత దూరమైనా వెళతానని దేవుడు నాకు ఆస్తులు ఎన్నో ఇచ్చాడు, తాడిపత్రి ప్రజలు నాకు జీవితాన్ని ఇచ్చారు, నేన్నెప్పుడూ తాడిపత్రి నియోజకవర్గ ప్రజలకు సేవకుడిలాగా పని చేస్తానని జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

# 'వెంకటేశా..విష్ణు' మాయలు-'లింగేశ్వర్ వరం'

**- 10ఏళ్లు ఉద్యోగానికి ధుమ్మా -రూ.లక్షల్లో దండుకుని ..నిబంధనలకు పాతరేసి...**

**- రాత్రికి రాత్రే ..ఒక్క నిమిషంలోనే ఉద్యోగ నియామక ఉత్తర్వులు..! - నగరపాలక సంస్థలో తారాస్థాయి చేరిన అవినీతి..?**

**అనంతపురం,మార్చి 15 ప్రభాతవార్త**

'వెంకటేశా..విష్ణు'లు మాయాజలం ప్రదర్శించడం.. 'లింగేశ్వర్' తక్షణం వరం ఇవ్వడంతో .. 10ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగి తమ విధులకు ధుమ్మా కొట్టింది ..రూ.లక్షల్లో దండుకుని.. నిబంధనలకు పాతరేసి..రాత్రికిరాత్రే ..ఒక్క నిమిషంలోనే ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వడం చూస్తే.. నగరపాలక సంస్థలో అవినీతి ఏ స్థాయికి చేరిందో మనకు స్పష్టంగా అర్థమౌతుంది. వివరాల్లోకి వెళితే, నగరపాలకసంస్థలోని ఆరోగ్యవిభాగంలో బి.నాగలక్ష్మి అనే మహిళ ప్రభుత్వ ఉద్యోగి(పి.హెచ్ వర్కర్)గా 1వ సర్కిల్‌లో పనిచేస్తూ జనవరి1, 2013 నుంచి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 10 ఏళ్ల ఉద్యోగ విధులకు ధుమ్మా కొట్టి పత్తాలేకుండా పోయింది. ఈ తరుణంలో 2023న మున్సిపల్ అడ్మినేస్ట్రేషన్‌కు తనకు ఉద్యోగం కావాలని దరఖాస్తు చేసుకోగా నవంబరు26, 2024లో ఆఫీస్ నోట్ ఆర్డరుకు వచ్చింది. ఈ మేరకు తర్జనభర్జనలు, బేరసారాలు కొనసాగుతూ వచ్చినట్లు ప్రచారం. సాధారణంలో నిబంధనల ప్రకారం ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 5ఏళ్ల లోపు విధులకు గైర్హాజరు అయితే, మళ్లీ వచ్చి ఏదో మెడికల్, ఇతరత్రా కారణాలు సంబంధిత అధికారులకు చూపించి, ఆ కారణాలు నమ్మశక్యంగా వుంటే మళ్లీ విధుల్లోకి తీసుకుంటారు. 5 ఏళ్ల దాటిన తర్వాత వస్తే నిబంధనల మేరకు ఉద్యోగం నుంచి పూర్తిగా(ఆటోమేటిక్) తొలగించబడుతారు. అయితే ప్రస్తుతం ఆరోగ్య విభాగంలో బి.నాగలక్ష్మి అనే పిహెచ్ వర ్కర్‌గా పనిచేస్తూ 2013వ సంవత్సరంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరు అయింది. తర్వాత 2023లో ప్రత్యేక్షమై తనదైన శైలిలో ఉద్యోగంలో చేరడానికి వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరి 5న నగరపాలక సంస్థ కమిషనర్‌గా పనిచేస్తున్న పి.వి.రామలింగేశ్వర్ (ఎఫ్ఏసి), ఈ పిహెచ్ వర్కర్ బి.నాగలక్ష్మి సబ్జెక్టు విషయంలో విచారణ చేసి నివేదిక ఇవ్వాలని డిప్యూటి కమిషనర్ ఎం.వెంకటేశ్వర్లును విచారణాధికారిగా నియమిస్తూ, సంబంధిత ఆరోగ్య విభాగం అధికారి (ఎంహెచ్‌ఓ) ఎస్.బి.విష్ణు మూర్తి సమక్షంలో నిర్వహించి వారం రోజుల్లోపు నివేదిక అందజేయాలని జనవరి 5న రాత్రి 9 గంటలా 36 నిమిషాలా 34 సెకన్లకు ఆదేశాలు జారీ చేయగా, ఈ విచారణ కేవలం అదే రోజు ఒక నిమిషం ఒక సెకనులో రాత్రికి రాత్రే విచారణ పూర్తి చేసినట్లు నివేదికను కమిషనర్‌కు సమర్పించడం, తక్షణం కమిషనర్ రాత్రి 9గంటలా 37 నిమిషాలా 35సెకన్లకు బి.నాగలక్ష్మికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇచ్చేశారు. ఇందులో వున్న మతలబు ఏమిటంటే ఇన్‌చార్జ్ కమిషనర్ గా పనిచేస్తున్న రామలింగేశ్వర్ బదిలీ ఉత్తర్వుల మేరకు 5న రిలీవ్ కావాల్సి వుంది. ఈ తరుణంలో రాత్రికి రాత్రి విచారణకు ఆదేశం, ఒక్క నిమిషంలోనే విచారణ చేసి నివేదిక సమర్పిండం, తక్షణం ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేసి బదిలీపై వెళ్లిపోవడం చూస్తే, ఏ స్థాయిలో ముడుపులు ముట్టివుంటే ఈ తతంగం పూర్తి అయింటుందో మనకు స్పష్టంగా అవగతమౌతుంది. నిబంధనల మేరకు ఇలాంటి ఉద్యోగ నియామకం 5ఏళ్ల లోపు గైర్హాజరైన ఉద్యోగి వచ్చి దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులు కారణాలు చూసి వారికి ఆమోదయోగ్యమైతే ఉద్యోగం ఇవ్వొచ్చని, 5 ఏళ్ల దాటితే ఇవ్వడానికి ప్రభుత్వ నిబంధనలు ఒప్పుకోవని ఉద్యోగవర్గాలు పేర్కొంటున్నాయి. ఏది ఏమైనప్పటికీ బి.నాగలక్ష్మి ఉద్యోగ నియామకం పట్ల పెద్దస్థాయిలో ముడుపులు దండుకుని ఉత్తర్వులు జారీ చేశారని తీవ్ర ఆరోపణలు నగరపాలక సంస్థలో నెలకొన్నాయి.



02ATP16_02ATP16.qxd 16-03-2025 PM 11:01 Page 1



## వడ్డే వెంకటరామప్ప కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందచేస్తున్న నాయకులు

గోరంట్ల, మార్చి 16 ప్రభాతవార్త

గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీ పాలసముద్రం క్రాస్‌లో నివాసం వుంటున్న వడ్డే వెంకటరామప్ప ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది. అతనిది నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక పంచాయితీ తెలుగుదేశంపార్టీ నాయకులు రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళిశాఖామంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంటుసభ్యులు బి. కె.పార్థసారథి ఆదేశాల మేరకు వెంకటరామప్ప భార్యకు 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేసి తమ మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్ బెల్లాలచెరువు చంద్ర, క్లస్టర్ ఇన్ చార్జ్ మనోహర్, పంచాయితీ కన్వీనర్ జయచంద్రరెడ్డి, కె.సుబాన్, తెలుగుదేశంపార్టీ మండల ఉపాధ్యక్షులు మూర్తి, గంగాధర్ ఇర్షాద్, కాటేపల్లి అంజి, నాగరాజు, తిప్పన్న, గంగరాజు, గిరి, కిషోర్, తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో మీ కుటుంబానికి ప్రభుత్వం తరుపున సహాయం అందించడంతో పాటు కుటుంబానికి అండగా వుంటామని హామీ ఇచ్చారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



వేడుకలను జరుపుకుంటున్న వార్డెన్, విద్యార్థులు

అగళి, మార్చి 16 ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం బాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం 53 రోజులు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రాన్ని తీసుకొచ్చారని తన ఆత్మార్పణ చేసినందుకు తెలుగు వారు ప్రత్యేక రాష్ట్ర ఫలాలను అందుకున్నారని ఇందుకే పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను అగళి, మధూడి, బిసి బాలుర వసతి గృహాల్లో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం వార్డెన్ సికిందర్‌బాషా పొట్టి శ్రీరాములు గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.

## దాతృత్వం చాటుకున్న బాలరాజు దంపతులు



విద్యార్థులకు దుప్పట్లు, పెన్నులు అందచేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, మార్చి 16 ప్రభాతవార్త

బెంగళూరుకు చెందిన బాలరాజు దంపతులు దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని కొడికొండ చెక్‌పోస్ట్ వద్ద వున్న సమర్ధనం దివ్యాంగుల సంస్థలో ఆదివారం దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు, టీ షర్ట్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుముక్కల సోమశేఖర్, నాగరాజు, సమర్ధనం సెంటర్ హెడ్ వెంకటేశ్వర్లు, రాబర్ట్, వార్డెన్ ప్రియాంక పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

గోరంట్ల, మార్చి 16 ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలను గోరంట్ల పట్టణంలో ఆవోపా టీం నేతృత్వంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులులు అర్పించారు. అనంతరం బాటసారులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల పట్టణ ఆవోపా గౌరవాధ్యక్షులు సుకుమార్‌గుప్తా, గౌరవ సలహాదారులు బైసాని రాజేష్ , అధ్యక్షులు శబరీష్, జనరల్ సెక్రెటరీ రవితేజ, ట్రెజరర్ ఉపాధ్యాయులు రమేష్, కమిటీ సభ్యులు సుంకు కిష్టయ్య, కొర్నిపల్లి వెంకటేష్, బాలాజీ, యువ ఆర్యవైశ్య నాయకులు వినుత్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వినోద్ పాల్గొనడం జరిగినది.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

అగళి, మార్చి 16 ప్రభాతవార్త



తహశీల్దారు కార్యాలయం వద్ద వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ అవతరణానికి ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను అగళి తహశీల్దారు కార్యాలయం వద్ద కార్యాలయ సిబ్బంది గుర్రన్న, నరసింహమూర్తి విద్యార్థులతో కలిసి వేడుకలను జరుపుకున్నారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం పడినపాట్లు గురించి వివరించారు.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం

కొత్తచెరువు మార్చి 16 ప్రభాతవార్త

నేటి నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి మండలంలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన అన్ని మౌలిక వసతుల ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎంఈఓ జయచంద్ర తెలిపారు మండలంలో మొత్తం రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు ఉదయం 9: 30 గంటలు నుంచి మధ్యాహ్నం12:45 వరకు పరీక్ష నిర్వహించబడును ఓపెన్ స్కూల్ విద్యార్థులకు రెగ్యులర్ విద్యార్థులతో పాటు సంబంధిత సెంటర్లో పరీక్షలు నిర్వహించబడును కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 260 మంది విద్యార్థులు , శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ పెనుగొండ రోడ్డు నందు 310 మంది మొత్తం 570 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నారు పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించబడింది పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లకు మూసి వేయబడును.

## ప్రమాదానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

- మాజీ ఎమ్మెల్సీ గుండుమల



పైపులు అగ్ని ప్రమాదానికి గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ మార్చి 16 ప్రభాతవార్త

వ్యవసాయ మార్కెట్ యార్డులో నిన్నటి రోజు జరిగిన అగ్ని అగ్ని ప్రమాదాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి బాధితుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కోరారు. ఆదివారం మధ్యాహ్నం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు మార్కెట్ యార్డ్ అధికారులు .తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్సీ గుండముల తిప్పేస్వామి చేరుకొని అర్బన్ కు సంబంధించిన తాగునీటి పైప్ లు అగ్ని ప్రమాదంలో కాలిపోయిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ: ఈ అగ్ని ప్రమాదం బాధితులు తప్పిదంలో ఎవరైనా ఉన్నా కూడా వారి పైన చర్యలు తీసుకోవాలని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి బాధితులు ఎంతటి వారైనా సరే వారిపైన కఠిన మైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు . టిటిడి బోర్డు మెంబర్ ,ఎమ్మెల్యే రాజు కూడా తిరుమలలో కళ్యాణోత్సవంలో ఉండడంవల్ల ఖి రాలేకపోయారని అయితే మార్కెట్ యార్డ్ లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా అధికారులతో సమాచారం తెలుసుకొని ఈ అగ్ని ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని వెంటనే మంటలను అదుపులోకి తీసుకురావాలని పోలీస్ శాఖకు, ఫైర్ సిబ్బందికు ఎమ్మెల్యే రాజు ఆదేశించడం జరిగిందన్నారు. అదృష్టవశాత్తు మానవప్రాణాలకు ఎవరికి ఎటువంటి అపాయం ఎక్కడ జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , నాయకులు,కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో సమృద్ధిగా త్రాగునీరు



బోరు వేస్తున్న దృశ్యం

అమరాపురం మార్చి 16 ప్రభాతవార్త

మండల పరిధిలో వలస, కెంకెర గ్రామాలలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మడకశిర ఎమ్మెల్యే యం. ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిల ప్రత్యేక చొరవతో బోర్లు వేసి దాహార్తిని తీర్చేందుకు కృషిచేశారు. కెంకెర గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, నాయకులు తిప్పేస్వామి, మండల ఐటీడీపీ అధ్యక్షుడు నింగేగౌడు, టిడిపి పంచాయతీ కన్వీనర్ తిప్పజ్జ, ప్రభాకర్ తదితరులు గంగా పూజ నిర్వహించారు. అదేవిధంగా వలస గ్రామం నందు టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, నాయకులు చంద్రశేఖర్ గౌడ్, నాగరాజు పాఠశాల కమిటీ చైర్మన్ కుమార్, నిరంజన్, తిమ్మారెడ్డి, విద్యుత్ లైన్ మాన్ మధు,చెరువు సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి తదితరులు పాల్గొని సమృద్ధిగా నీళ్లు పడడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీకి ప్రత్యేక కృతజ్ఞతలను గ్రామ ప్రజలు నాయకులు తెలిపారు.

## కరికెర గ్రామైక్య సంఘాన్ని సందర్శించిన బళ్ళారి మహిళా సంఘాల సభ్యులు




సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

గుడిబండ మార్చి 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని కరికెర గ్రామంలోని పవిత్ర గ్రామైక్య సంఘాన్ని ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో కర్నాటక రాష్ట్రంలోని బళ్ళారి జిల్లాకు చెందిన మహిళా సంఘాల సభ్యులు సందర్శించారు.ఈ సందర్భంగా మహిళల ఆర్థిక స్వావలంబన, మహిళా సంఘాలు,రైతుసంఘాల నిర్వహణ,ఎఫ్పిఓ అందించిన సేవలు, మహిళా సంఘాల సభ్యులు చేపట్టిన ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సభ్యుల ద్వారా ఆదాయ వ్యయాల వివరాలను తెలుసుకొన్నారు.అలాగే సెర్ప్ అందిస్తున్న మహిళా సంఘం సభ్యులకు అందిస్తున్న సేవల వివరాలను తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో ఫోర్డ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు సుధాకర్, ఫోర్డ్ సంస్థ అధ్యక్షులు బదరీష్,ఏరియా కోఆర్డినేటర్ ఎస్ఆర్ నాగరాజు, ఫోర్డ్ సంస్థ కోఆర్డినేటర్స్ మహలింగప్ప జెఎస్ డబ్ల్యూ కోఆర్డినేటర్ వెంకటేష్ ఎపిఎం తిప్పన్న,మండల సమైక్య అధ్యక్షులు, కార్యదర్శి, సిసి రామాంజనేయులు ఎఫ్పిఓ సిసి దేవరాజు,మండలపల్లి సిసి రామాంజనేయులు గారు.హెచ్డి సీసీ వెంకటేష్,విఓఎ రాఘవేంద్ర ఎఫ్పిఓ సిబ్బంది,కెఎన్ పల్లి క్లస్టర్ ఆనిమేటర్లు విఓ అధ్యక్షురాలు కరియమ్మ,అంబుజాక్షి మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు.

## వెండి పల్లకిలో ఊరేగిన శ్రీలక్ష్మీనరసింహస్వామి

- సందడిగా పల్లకి గ్రామోత్సవం
- భక్తులతో కిక్కిరిసిన చిలమత్తూరు మెయిన్ రోడ్డు



శ్రీలక్ష్మీనరసింహస్వామి వెండి పల్లకిలో ఊరేగుతున్న దృశ్యం

చిలమత్తూరు, మార్చి 16 ప్రభాతవార్త

చిలమత్తూరులోని కనుమ భూనీళ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున స్వామి వారు వెండిపల్లకిలో చిలమత్తూరు పురవీధుల గుండా ఊరేగారు. పెద్దఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లకి ఉత్సవం తిలకించేందుకు మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో చిలమత్తూరులోని మెయిన్ రోడ్డు కిక్కిరిసింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌరాణిక జానపద నాటక ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. నిర్వాహకులు ఆలయ కమిటి వారితో పాటు ప్రదర్శనకు సహాయ సహకారాలు అందించిన దాతలకు కళాకారులు సగౌరవంగా పూలమాలలు వేశారు. నాటక ప్రదర్శనకు సహకరించిన వారికి కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం,మార్చి16(ప్రభాతవార్త)

పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో ఆదివారం అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇవాళ ఆరోగ్యపరంగా పేద ప్రజలకు నాణ్యమైన ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్యాన్ని అందిస్తూ ఈ రోజు ఒక్కరోజే ఎల్ వో సి లు గాని, లేక సీఎం రిలీఫ్ ఫండ్ కింద కానీ 47 లక్షల మొత్తాన్ని పేదలకు అందించడం జరిగిందని, దీనికి ధర్మవరం నియోజకవర్గం ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యాలు గాలికి వదిలేసి మౌలిక సదుపాయాలు గాలికి వదిలేసి ఆరోగ్య వ్యవస్థను భ్రష్టు పట్టించారని మంత్రి మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, షాకే ఓబులేష్, రూరల్ అధ్యక్షులు చంద్ర శేఖర్,అంబటి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## కాలువ లైనింగ్ పనులను వెంటనే ఆపాలి...!

-రైతుసంఘం జిల్లా నాయకుల డిమాండ్

ధర్మవరం, మార్చి16 (ప్రభాతవార్త)



మీడియాతో మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు

హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను వెంటనే ఆపాలపి ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, జిల్లా ఉ పాధ్యక్షుడు హరిలు డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కాలువ లైనింగ్ పనులుచేయాలని బడ్జెట్లో ప్రవేశపెట్టడం జరిగిందని ఇది రైతులకు చేస్తున్న పెద్ద ద్రోహమన్నారు. లైనింగ్ పనుల వల్ల భూగర్భజలాలు అడుగంటి పోయి సత్యసాయిజిల్లా ఎడారిగా మారుతుందన్నారు. ఈ లైనింగ్ పనుల వల్ల రైతులకు ఎటువంటి ఉపయోగం లేదని దీనికి పెట్టె ఖర్చుతో కాల్వను వెడల్పుచేసి మారు మూల ప్రాంతాలకు కూడా హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని తీసుకెళ్లాలని కాల్వను వెడల్పుచేయడం వల్ల కాలువలో నీటి సామర్థం పెరిగి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న రైతులు బోరుబావులు పుష్కలంగా భూగర్భజలాలు చేరుతాయన్నారు. ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేని కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చే లైనింగ్ పనుల వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతుసంఘం జిల్లా కమిటిసభ్యులు మారుతి, కదిరెప్ప, సీఐటీయూ సీనియర్ నాయకులు ఎసెబ్బాషా ఉన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయం

-ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణ

ధర్మవరం రూరల్ మార్చి 16 ప్రభాతవార్త



పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

తెలుగు భాష సంయుక్త రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని ధర్మవరం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య తెలిపారు. ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా స్థానిక వాసవి సర్కిల్లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య మాట్లాడుతూ తెలుగు భాషా సంయుక్త రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా భావించి ప్రాణత్యాగం చేశారని అలాంటి మహనీయుని పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లంపల్లి సుదర్శన్ గుప్త,కన్యకా పరమేశ్వరి దేవాలయం కమిటీ చైర్మన్ పిన్ను ప్రసాద్, వైస్ చైర్మన్ రాజా గోవింద్, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం మీడియా కమిటీ సభ్యులు గ్రంధే శ్రీనివాసులు, సభ్యులు మాగులూరు గంగాధర గుప్త, ప్రసాద్, రాజశేఖర్, బండ్లపల్లి రంగనాథ్, ముంటిమడుగు రాఘవేంద్ర, ఊకా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాఘవేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన మాజీ ఎమ్మెల్సీ



ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ

మడకశిర మార్చి 16 ప్రభాతవార్త

మడకశిర పట్టణం లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయ నిర్మాణానికి ఆదివారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక పూజల అనంతరం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, మీడియా కోఆర్డినేటర్ బెగార్లపల్లి రవి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 10వ పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం

- ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు

అగళి, మార్చి 16 ప్రభాతవార్త

ఈ నెల 17 నుంచి 31 వరకు జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. అగళిలో రెండు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని ఒకటి కెజిబివి పాఠశాలలో నిర్వహించగా, అందులో 146 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, ఏపి ఆదర్శ పాఠశాలలో 196 మంది హాజరవుతారని ఎంఈఓ తెలిపారు. రెండు కేంద్రాల్లోనూ డెస్కులను సిద్ధం చేసినట్లు తెలిపారు. మంచి నీటి వసతి, టూబ్‌లైట్స్, ఫ్యాన్స్ విద్యార్థులకు సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. 8:30 గంటలకు పరీక్ష కేంద్రానికి విద్యార్థులను తీసుకురావాల్సి ఉంటుంది. విద్యార్థుల వద్ద సెల్‌ఫోన్ అలౌవ్ చేయమన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు పబ్లిక్ పరీక్షకు సిద్ధమై హాజరు కావాలన్నారు.

## సైబర్ నేరగాళ్ల వలలో ట్రాన్స్ కో లైన్ ఇన్స్పెక్టర్

- ఏసీబీ అధికారులమని చెప్పి రూ.50వేలు ఫోన్ పే చేయించుకున్న సైబర్ కేటుగాళ్లు

ధర్మవరం, మార్చి16(ప్రభాతవార్త)



లైన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు

ప్రభుత్వ యంత్రాంగం సైబర్ నేరాలపై ప్రజలకు ఎంత అవగాహన కల్పించినప్పటికీ ఎక్కడో ఒకచోట వారి ఆగడాలు కొనసాగుతూనే ఉన్నాయి. అమాయకుల అకౌంట్లో డబ్బులు సైబర్ నేరగాళ్ల పాలవుతూనే ఉన్నాయి. తాజాగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో సైబర్ నేరగాళ్ల వలలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న లైన్ ఇన్స్పెక్టర్ మోస పోయిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల మేరకు ధర్మవరం డివిజన్ లోని విద్యుత్ శాఖ డీ1 సెక్షన్లో లైన్ఇన్స్పెక్టరు గా నాగరాజు పనిచేస్తున్నాడు. అయితే శనివారం సైబర్ నేరగాళ్లు ఏఈగా పనిచేస్తున్న నాగభూషణంకు ఫోన్ చేసి తాము ఏసీబీ కార్యాలయం నుండి డీఎస్పీ స్థాయి అధికారిగా పోన్ చేస్తున్నామని, మీ కార్యాలయంలో సీనియర్ ఉద్యోగి పేరు చెప్పాలని అడిగారు. దీంతో నాగభూషణం లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజు పేరు చెప్పారు. దీంతో ఆయనకు వెంటనే లైన్ కలపాలని ఏసీబీ డీఎస్పీపేరు చెప్పిన సైబర్ నేరగాళ్లు ఆదేశించారు. ఏఈ లైన్ ఇన్స్పెక్టర్ కు లైన్ కలపగా మీరు చాలా అక్రమాలకు పాల్పడ్డారని, మీపై చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ ను బెదిరించారు. తమకు రూ.4లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నావద్ద అంత డబ్బులు లేవని చెప్పాడు నాగభూషణం. కనీసం రూ.3లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో డబ్బులు ఇస్తానని చెప్పగా ఎవరికి చెప్పకుండా వెంటనే ఫోన్ పే రూ.50వేలు వేయాలని సూచించారు. నాగరాజు రూ.50వేలు ఫోనే పే ద్వారా నేరగాళ్లకు పంపించారు. చివరికి తాను మోసపోయానని తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ప్రభుత్వం కృషి

- మంత్రి సత్యకుమార్ యాదవ్

బత్తలపల్లి, మార్చి 16 ప్రభాతవార్త



కరెంట్ ఫీడర్ను ప్రారంభిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యుత్ వృద్ధి కార్యక్రమాల్లో మరో కీలక ముందడుగుగా పడిందన్నారు. మండలంలోని అప్పరచెర్వు గ్రామంలో కొత్తగా 11రేజు 24/7 ఫీడర్‌ను ఆదివారం మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ ఆర్ డి ఎస్ ఎస్ కింద రూ. 1.62 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్ ద్వారా అప్పరచెరువు, చెన్నరాయపట్నం జ్వాలపురం గ్రామాలకు నిరంతర త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అందించబడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో స్వర్ణలత, ఎస్ఈ బాల సురేంద్ర, ఏఈ శివయ్య, జడ్పిటిసి కోటి సుధా, కోటి బాబు, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, ఓబులేష్, బిజెపి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్, మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, ఆకులేటి మల్లికార్జున, అమర్నాథ్ రెడ్డి, దంపెట్ల తాతయ్య, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, కుంచపు నరప్పా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బేకరీ యజమాని ఉరివేసుకొని ఆత్మహత్య

బత్తలపల్లి, మార్చి 16 ప్రభాతవార్త



మృతి చెందిన ప్రకాష్

కుమార్తె వివాహం, కుమారిని చదువు విషయంలో బెంగ పెట్టుకున్న బేకరీ యజమాని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మృతుడి భార్య లక్ష్మీ కళ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అంబాల పరంబత్ జయప్రకాష్ (55) గత 35 సంవత్సరాల క్రితం కేరళ నుండి బత్తలపల్లి కి వచ్చి స్థానిక టీచర్స్ కాలనీలో కాపురం ఉంటూ కదిరి రోడ్డులో బేకరీ షాపు నడుపుతున్నాడు. మృతునికి ఒక కూతురు రిన్సా జపాన్ దేశంలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేయుచుండగా, కుమారుడు రోహన్ బెంగళూరులో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. అయితే గత కొద్ది నెలలుగా వ్యాపారం సరిగా జరగక పోవడంతో పాటు, షాపు రోడ్డు విస్తరణలో భాగంగా తొలగిస్తారని కుమారుని చదువులు, కుమార్తె పెళ్లి ఎలా చేయాలోని భార్యతో అప్పుడప్పుడు చెప్పి బాధపడేవాడన్నారు. శనివారం జయప్రకాష్ భార్య లక్ష్మీ కళ తన బంధువుల శ్రీమంతం కార్యక్రమం ఉండడంతో బెంగళూరుకి వెళ్లిందన్నారు. ఒంటరిగా ఉన్న జయప్రకాష్ ఆదివారం ఉదయం 4:30 గంటలకు తన కూతురు ఫోన్ చేసి నేను చనిపోతానమ్మ ఇక బతకను అని ఫోన్ చేసినట్లు తెలిపారన్నారు. కొద్దిసేపటికే బెంగళూరులో ఉన్న మృతుడి భార్య లక్ష్మీ కళ తన తన ఇంటి సమీపంలో ఉన్న సాంబశివుడు ఫోన్ చేసి ఇంటి వద్దకు వెళ్లి చూడమని చెప్పడంతో శివ ఇంటి వద్దకు వెళ్లి చూసేసరికే అప్పటికే జయ ప్రకాష్ ఇంటి వెనకాల ఉన్న రేకుల షెడ్డు పైపుకు తాడుతో ఉరివేసుకొని చనిపోయి ఉండడాన్ని భార్య లక్ష్మి కళకు తెలిపారన్నారు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించిన అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య లక్ష్మీ కళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## తెదేపా నాయకుడు రమేష్ నాయుడు మృతి





రమేష్ నాయుడు ఫైల్ ఫోటో

రమేష్ నాయుడు మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి

తాడిమర్రి మార్చి 16 (ప్రభాతవార్త)

తాడిమర్రి మండలం దాడితోట పంచాయతీ పరిధిలోని తురకవారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని రమేష్ నాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రమేష్ నాయుడు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. పోస్టుమార్టం కొరకు ఆదివారం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పార్టీలో చురుకైన కార్యకర్తగా పేరు పొందాడు. రమేష్ నాయుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న కార్యకర్తలు, నాయకులు, బంధువులు, అభిమానులు భారీ సంఖ్యలో తురక వారి పల్లి గ్రామానికి చేరుకొని నివాళులర్పించి కన్నీటి పర్యంతమయ్యారు. ఆయనకు భార్యతో పాటు కుమార్తె కుమారుడు ఉన్నారు. రమేష్ నాయుడు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్నమంత్రి సత్యకుమార్ యాదవ్ ఆసుపత్రికి వెళ్లి మృత దేహం వద్ద నివాళులు అర్పించారు. ఆదివారం ప్రభుత్వాసుపత్రిలో ఉండగా అక్కడికి వెళ్లి ప్రమాద వివరాలను అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వం ఆయన కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకి మంత్రి సత్య కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. రమేష్ నాయుడుకు నివాళులర్పించిన వారిలో ఉమ్మడి అనంత జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్, తెదేపా మండల కన్వీనర్ కూచి రాము, జిల్లా తెదేపా నాయకుడు పతకుమూరి జనార్దన్ నాయుడు, ధనుంజయ తదితరులున్నారు.

03ATP16_03ATP16.qxd 16-03-2025 PM 11:39 Page 1



# జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత ఖిపంచరత్నమ్మఖికు ఘన సన్మానం


అంబేద్కర్ ఆశయాలను నిర్వర్తిస్తాం సర్పంచ్ పంచరత్నమ్మ


జాతీయ ఉత్తమ సేవ కార్యక్రమంలో మాట్లాడుతున్న డి ఎల్ పి ఓ అంజనప్ప.


సర్పంచ్ పంచరత్నమ్మకు అంబేద్కర్ రాజ్యాంగ పుస్తకాన్ని అందజేస్తున్న అంబేద్కర్ సేవ సంఘం సభ్యులు .

నల్లచెరువు, మార్చి 16 ప్రభాతవార్త

జాతీయ ఉత్తమ సర్పంచ్ పురస్కారానికి ఎంపికై, జనవరి 26న ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న నల్లచెరువు సర్పంచ్ బి. పంచరత్నమ్మను స్థానిక గీతా మందిరం లో భారతీయ అంబేద్కర్ సేవ,(బాస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మ తీయ సన్మాన కార్యక్రమంలో . జాతీయ ఉత్తమ సర్పంచ్ పురస్కారం అందుకున్న పంచరత్నమ్మను అభినందించేందుకు, స్థానిక గీతా మందిరం నందు అంబేద్కర్ సేన వ్యవస్థాపకుడు పీ టీయం శివప్రసాద్ అధ్యక్షతన వహించి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి డి.ఎల్. పి.ఓ అంజనప్ప, ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పెద్దన్న, ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, రిటైర్డ్ డిప్యూటీ జైలర్ బి. లక్ష్మీనారాయణ, రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సి. చంద్రయ్య హాజరై ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పంచరత్నమ్మ ఆమె భర్త ఉత్తన్న లను బాస్ నాయకులు గజమాల దృశ్యాల తో సత్కరించారు. జ్ఞాపికలు బహుకరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారతీయ అంబేద్కర్ సేన నేత శివప్రసాద్ మాట్లాడుతూ పంచరత్నమ్మ ,డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ ఫలాలను సద్వినియోగం చేసుకొని, తన భర్త ఉత్తన్న తోడ్పాటుతో గ్రామానికి శాశ్వతమైన మేలును చేకూర్చి, జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న ఆదర్శ సర్పంచ్ గా నిలిచారని ఆమె విజయాన్ని అందరికీ తెలిసేలా చేసి, మరింత మందికి ప్రేరణ కలిగించాలన్న ఉద్దేశ్యంతో బాస్ సంస్థ ఈసన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం డి.ఎల్.పి.ఓ అంజనప్ప మాట్లాడుతూ జాతీయ పురస్కారం పంచరత్నమ్మను వరించడం వెనుక నిరంతర శ్రమ, దీక్ష ఉన్నాయని ఖిశ్రమ నీ ఆయుధమైతే, ఫలితం నీ బానిస అవుతుందిఖి అన్న సత్యం, ఈమె విషయంలో మరోసారి రుజువైందని జాతీయ అవార్డుకు ఎంపిక చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అన్ని పారామీటర్స్ లో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో మొదటి స్థానంలో నిలిచి, జాతీయ పురస్కారానికి నల్లచెరువు గ్రామం ఎంపిక కావడం ఇక్కడి ప్రజలకు, అధికారులకు గౌరవాన్ని పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఉద్యోగులు డాక్టర్ గంగాద్రి, బావన్న, నరసింహులు, జనార్ధన్, సుధాకర్,ఆదిమూర్తి ఆరుద్ర శ్రీనివాస్, చిన్నప్ప, అంజనప్ప, మరియు ఎం ఈ ఎఫ్ నాయకులు ఆనంద్, నాగేంద్ర మరియు ఆర్టీసిపి నాయకులు గంగాద్రి, గంగరాజు మరియు ఏ డీ సి ఓబిలేసు .భారతీయ అంబేద్కర్ సేన నాయకులు కె.వి. రమణ, ఇర్ల రమణ, ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, చాట్ల బయన్న, రెడ్డెప్ప, వై. చిన్నా, రెడ్డిప్రసాద్, గంపల రమణ,పుప్పాల శంకర, ఆర్ జి ఎస్ దివాకర్ మరియు స్థానిక నాయకులు బావాసాబ్, శ్రీధర్ రెడ్డి, హనుమంత రెడ్డి, కళ్లిపల్లి శ్రీనివాసులు, జయారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నాసు నరసింహులు ఎంపీటీసీ భాస్కర రెడ్డి, బాబు రెడ్డి, రామచంద్ర, కమ్మిరెడ్డి, ఎంపీటీసీ రామాంజి, మేకల రామాంజి, వేమ నారాయణ, ఉప్పరపాటి మల్లయ్య పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

నల్లచెరువు మార్చి. 16. ప్రభాతవార్త

నల్లచెరువు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఆధ్వర్యంలో అమర జీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను మండల అభివృద్ధి కార్యాలయం నందు పలు శాఖల అధికారులు పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ. పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 మద్రాస్ లో గురవయ్య మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించాడని ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కొరకు అమ్మరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారు. మహాత్మా గాంధీ బోధించి సత్యము అహింస. హరి జనోర్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అని. స్వతంత్ర పోరాటం కోసం ఉప్పు సత్యాగ్రహంలో . అమర న నిరా హారా దీక్ష చేసి. స్వాతంత్ర ఉద్యమంపై. ఎన్నో త్యాగాలు చేసి ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణ త్యాగానికి పూనుకొని అమరజీవి అయ్యాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి శకుంతల ఏవో రామకృష్ణ. ఏపిఎం రవణప్ప. ఏవో భారతి. డాక్టర్ కల్పనా రెడ్డి. వై సిరీస్ సూపర్వైజర్ రఫీ ఉన్నిసా. ఫారెస్ట్ అధికారి స్రవంతి రెడ్డి. సర్పంచ్ గంగాదేవి.. తదితరులు సిబ్బంది పాల్గొన్నారు


అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మండల అభివృద్ధి కార్యాలయం సిబ్బంది

# రమేష్ బాబు నోరు అదుపులో పెట్టుకో
## - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు

ఓబుళదేవరచెరువు, మార్చి 16, ప్రభాతవార్త :

ఖబడ్దార్ రేమష్ బాబు...నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు లేకుంటే పరిణామాలు చాలా త్రీవంగా ఉంటాయని సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్య దర్శి దండగల ఆంజనేయులు హెచ్చరించారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మండల కార్యదర్శి చలపతి, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి రత్నాబాయి, నాయకులు రమణ, రవితో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయలు మాట్లాడుతూ... పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. అలాంటి పార్టీని, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ, జిల్లా కార్యదర్శి వేమయ్య ఇతర సిపిఐ నాయకులపై పసువులేటి రమేష్ బాబు సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. మార్చి 3వ తేదీన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు మార్చి 3న ధర్నాకు రా ష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ హాజరయ్యారన్నారు. ఈ సందర్భంలో ముదిగుబ్బ మండలం అడవిబ్రహ్మణపల్లి తండా గిరిజనులు రామక్రిష్ణను కలసి ముది గుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ కుటుంబ సభ్యులు వారికి సంబంధిం చిన 84 ఎకరాలను అన్‌లైన్‌లో నమోదు చేయించుకుని బ్యాంకుల్లో రుణాలు పొందాడని, ఆయన చేసిన మోసం పట్ల గిరిజన సంఘం నాయకులు రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు సైతం ఫిర్యాదు చేయడం జరిగిందని, తమకు న్యాయం చేయాలని కోరడంతో వారి పక్షాన నిలచారన్నారు. గిరిజనులకు అండగా నిలిస్తే రమేష్‌బాబుకు ఎంటీ సంబంధం అన్నారు. సంబంధంలేని విషయంలో కలుగుచేసుకుని గిరిజనులకు అండగా నిలిచిన సిపిఐ నాయకులపై దర్పాషలాడడం సరికాద న్నారు. రమేష్ బాబు నోరు, వొళ్లు అదుపులో పెట్టుకుని మాట్లాడలన్నారు లేకుంటే తగిన మూల్యం చెల్లించోకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నువ్వు ఒక చీటర్‌వి నీపై ఇదివరకే అనేక చీటింగ్ కేసలు నమోదై ఉన్న విషయం మరిచిపోయి, సిపిఐ నాయకులపై ఇష్టానుసారంగా మాట్లాడి ప్రజల మనోభావాలు దెబ్బతినే విదంగా మాట్లాడుతున్నావు. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మండిపడ్డారు. నిరాధారమైన వ్యాఖ్యల చేసిన రమేష్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. మచ్చలేని నాయకుడు రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ అన్నారు. సిపిఐ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి వారి పక్షాన పోరాటం చేస్తున్న పార్టీ అన్నారు. ఇకనైనా సిపిఐ పార్టీ, పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.


మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

# అరుణజ్యోతికి మహిళా శిరోమణి పురస్కారం

అమడగూరు, మార్చి 16 ప్రభాతవార్త

అమడగూరు మండలంలోని గాజులపల్లి వద్ద వున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణజ్యోతికి మహిళా శిరోమణి పురస్కారం వరించింది. శ్రీసత్యసాయి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జాబిలి మాసపత్రిక 12వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పెనుకొండకు చెందిన జాబిలి చాంద్‌బాష, ఎస్‌పి రత్న, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ చేతుల మీదుగా జ్ఞాపికతో ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వివిధ రంగాల్లో పలు విశిష్ట సేవలను అందించిన 25 మంది మహిళలకు పురస్కారాలలను అందచేశారు. ఇందులో భాగంగా అరుణజ్యోతి ఈ పురస్కారాన్ని అందుకు న్నారు. ఈ సందర్భంగా అరుణజ్యోతి మాట్లాడుతూ ఇంతకాలంగా తాను చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందచేయడం పట్ల నిర్వాహ కులకు ధన్యవా దాలు తెలిపారు. పలువురు ప్రముఖుల సమక్షంలో తనకు ఈ పుర స్కారం లభించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశా రు. వృద్ధాశ్రమాన్ని స్థాపించి పలు వురు వృద్ధులకు సేవలు అందించడానికి తనకు సహకరిస్తున్న దాతలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


అరుణజ్యోతిని సన్మానిస్తున్న దృశ్యం

# ఏప్రిల్ 10 వరకు ఎల్లెల్సీకి నీరు వదలండి
## - తుంగభద్ర రైతుసంఘం డిమాండ్

బళ్లారి, మార్చి16, ప్రభాతవార్త; తుంగభద్ర ఎల్‌ఎల్‌సీ కాలువకు ఏప్రిల్ 10వ తేదీ వరకు నీటి సరఫరా చేయాలని తుంగభద్ర రైతుసంఘం అధ్యక్షుడు డా.దరూర్ పురుషోత్తంగౌడ తదితర రైతులు డిమాండ్ చేశారు. జిల్లాలోని కంప్లీ, కురుగోడు, సిరుగుప్ప, బళ్లారి ప్రాంతాల్లో తుంగభద్ర ఎల్‌ఎల్‌సీ కింద సుమారు 2 లక్షల ఎకరాల ప్రాంతంలో రైతులు వరి పంట సాగుచేశారని, వేసవి ఎండలు తీవ్రం కావడంతో పైర్లు ఎదుగుదల లోపించిందని, కంకి కట్టడం, కోత దశకు రావడం ఆలస్యం అవుతున్నదని, తక్షణమే పంటలకు నీరు అందించాల్సి ఉన్నదని, లేనిపక్షంలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టానికి గురయ్యే అవకాశం ఉన్నదని రైతుసంఘం నాయకుడు పురుషోత్తంగౌడ జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు అందజేసిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. రైతుల పంటలను ఆదుకునేందుకు వీలుగా ఏప్రిల్ 10వ తేదీ వరకు ఎల్లెల్సీ లో నీటి సరఫరా కొనసాగించాలని తెలిపారు. ఈ కాలువకు ఆంధ్రప్రదేశ్ వాటా నీరు ఏప్రిల్ 10వ తేదీ వరకు కొనసాగుతున్నది, ఏ.పి. ప్రభుత్వంతో కర్ణాటక వాటా నీటిని వదిలితేనే పంటలు రైతులకు చేతికి అందుతాయని, లేనిపక్షంలో 2 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర సంకష్టానికి గురవుతారని చెప్పారు.

తుంగభద్ర జలాశయం నుంచి ప్రస్తుతం బళ్లారి, విజయనగర, కొప్పళ, రాయచూరు జిల్లాల పరిధిలో అన్ని కాలువలకు మొత్తం 7072 క్యూసెక్కుల నీటిని వదులుతుండడం జరుగుతున్నది, ఐసీసీ సభ తీర్మానం ప్రకారం ఈనెలాఖరి వరకు ప్రతిరోజూ 7,072 క్యూసెక్కుల నీరు వదిలితే 10,608 టీఎంసీల నీరు మాత్రం వినియోగమై జలాశ యంలో అందరి వాటా 11.00 టీఎంసీల నీరు మిగులుతుందని చెప్పారు. కావునా జిల్లా లోని రైతుల పంటలకు కూడా ఏప్రిల్ 10వ తేదీ వరకు నీరు అవసరం ఉన్నందున తక్షణం జిల్లా ప్రజాప్ర తినిధులు, నీరావరిశాఖ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు, తుంగభద్ర మండలి సభ జరిపి ఆంధ్రప్రదేశ్‌కు ప్రతిరోజూ 850 క్యూసెక్కుల నీటితో పాటు మన కర్ణాటక వాటా 600 క్యూసెక్కుల నీరు కలిపి కాలువకు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో సూచనప్రాయంగా స్పందించిన జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా దీనిపై చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో రైతుసంఘం నాయకులు ముష్టగట్టి భీమన్నగౌడ, శ్రీధర్‌గడ్డ వీరన్నగౌడ, కొంచిగేరి గోవిందప్ప, వీరభద్రనాయక్, చంద్రశేఖర్‌గౌడ, రాజాసాబ్, దొడ్డదాసప్ప, సన్న అంజినప్ప, మహేష్‌గౌడ తదితరులు పాల్గొన్నారు.


జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు వినతి పత్రం అందజేస్తున్న తుంగభద్ర రైతుసంఘం అధ్యక్షుడు దరూరు పురుషోత్తంగౌడ

# పచ్చనిచెట్లు నరకడం దుర్మార్గం
## - ఈ దుశ్చర్యకు పాల్పడిన ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు - బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది - టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్

పుట్లూరు, మార్చి 16 ప్రభాతవార్త

మండలంలో పచ్చని చెట్లు నరకడం చాలా దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, ద్విసభ్యకమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు పేర్కొన్నారు. మండలంలోని గరుగుచింతలపల్లి గ్రామంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్త మంజుల నాగరాజుకు చెందిన 180 చీనీచెట్లను శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నరికివేశారు. విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు గ్రామానికి చేరుకుని నరికివేతకు గురైన చెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని చెట్లను నరికే విష సంస్కృతి వైసిపి ఇంకా మానుకోలేదని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. గత ఐదేళ్ల కాలంలో బాధిత కుటుంబాన్ని వైసిపి పార్టీ నాయకులు వారిపై అక్రమకేసులు నమోదు చేయిం చడంతో పాటు రౌడీషీట్, పిడి యాక్ట్ నమోదు చేయించి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభు త్వం అండగా వుంటుందన్నారు. పిల్లలు ఎన్‌టిఆర్ ట్రస్టు ద్వారా విద్య అభ్యసించేలా చర్య లు తీసుకుంటామని తెలియచేశారు. ఈ ఘటనకు సంబంధించి జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడి దోషులను గుర్తించి కఠినచర్యలు తీసుకొనేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదే శంపార్టీ నాయకులు బాలరంగయ్య, చవ్వా కులశేఖర్‌రెడ్డి, శ్రీనివాసుల నా యుడు, బ్రహ్మయ్య, జి.సి బాబు, చంద్ర, గోవర్ధన్‌రాజు, రామాంజిచౌదరి, వేణు, సోమశేఖర్ నాయుడు, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


నరికివేసిన చీనీ చెట్లను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

# ఘనంగా మైత్రేయ ఎలక్ట్రికల్స్ 20వ వార్షికోత్సవం

తాడిపత్రిటౌన్, మార్చి 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని రవితేజ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం మైత్రేయ ఎలక్ట్రికల్స్ 20వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భం గా ఫాల్కన్ సంస్థ, మైత్రేయ ఎలక్ట్రికల్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మైత్రేయ ఎలక్ట్రికల్స్ వెన్నపూస మల్లికార్జునరెడ్డి తాడిపత్రిలో దుకాణం ఏర్పాటు చేసి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఫాల్కన్ మోటర్ల పనితీరు, కేబుల్స్, పైపులు, హౌస్ వైరింగ్, వైండింగ్ వైర్లు, స్పేర్ పార్ట్స్ గురించి వివరించారు. 20 ఏళ్ల నుండి ఫాల్కన్ పంప్స్‌కు ఇంత ఆదరణను తీసుకొచ్చి నందుకు మైత్రేయ ఎలక్ట్రికల్స్ వెన్నపూస మల్లికార్జునరెడ్డి, రమేష్‌రెడ్డి, రామాంజినేయులు రెడ్డి లను ఫాల్కన్ కంపెనీ వారు శాలు వాలతో సన్మానించి ఫాల్కన్ కంపెనీ జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫాల్కన్ కంపెనీ ప్రతినిధులు సిటీ ఇంజనీ రింగ్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ నల్లపాటి బసంత్, ఫాల్కన్ కేబుల్స్ డైరెక్టర్ పారస్ సింగల, ఫా ల్కన్ కేబుల్స్ మార్కె టింగ్ ఎగ్జిక్యూటివ్ కేయుర్. ఫాల్కన్ పైప్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూ టివ్ విశాల్, ఫాల్కన్ ఏపి, తెలంగాణ ఎగ్జిక్యూటీవ్ మేనేజర్ జివి శంకర్. సిటీ ఇంజనీరింగ్ కార్పోరేషన్ సిబ్బంది, మెకాని క్‌లు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైత్రేయ ఎలక్ట్రికల్స్ కంపెనీ వారు విందును ఏర్పాటు చేసారు.


మైత్రేయ ఎలక్ట్రికల్స్ నిర్వాహకులను సన్మానించిన దృశ్యం

# రంజాన్ సందర్భంగా ఇమాంలు, మౌజాన్లకు నగదు పంపిణీ
## - వైకాపా రాష్ట్ర నాయకులు హీరాపురం ఫయాజ్‌బాష

తాడిపత్రిటౌన్, మార్చి 16 ప్రభాతవార్త

రంజాన్ పండుగ సందర్భంగా ఫయాజ్‌బాష సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇమామ్లకు, మౌజాన్లకు నగదు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఫయాజ్‌బాషా నిర్వహించారు. ఫయాజ్‌బాషా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ ఫయాజ్‌బాష పట్టణంలోని తన నివాసంలో నగదు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. దాదాపు 30 మసీదుల్లో వున్న 60 మందిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఇమామ్లకు 6,500 రూపాయలు, మౌజాన్లకు 3,500 రూపాయలతో పాటు ఒక జత దుస్తులు, ఒక ఖర్జూరపు ప్యాకెట్ అందజేశారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ ఫయాజ్‌బాష మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇమామ్లకు, మౌజాన్లకు రంజాన్ కానుక అందించడం జరిగిందన్నారు. అలాగే ఫయాజ్‌బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ల్యాబ్‌లో గర్భవతులకు షుగర్, బిపి లాంటి మరికొన్ని ఉచిత పరీక్షలు చేస్తున్నామన్నారు. అలాగే ఇమామ్లకు, మౌజాన్లకు కూడా ల్యాబ్‌లో ఉచిత పరీక్షలు నిర్వహిస్తామ న్నారు. అలాగే క్యాన్సర్ బాధితులకు ఆర్థిక సాయం, టీబి రోగులకు పౌష్టికాహారం అందచేయడం పాటు పలువురికి వడ్డీ లేని రుణాలు, పేద ప్రజ లకు ఉచిత పట్టాలు ఇలా మరెన్నో ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేద ప్రజలకు సహాయం చేయ డానికి ఫయాజ్ బాష ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు.


నగదు పంపిణీ చేస్తున్న ఫయాజ్‌బాష

# 18న ఓబులేసుకోనలో స్వాతినక్షత్రం పూజలు

తాడిపత్రిరూరల్, మార్చి 16 ప్రభాతవార్త

మండలంలోని ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 18 వతేదీ మంగళవారం స్వాతినక్షత్రం పూజలు ఘన ంగా నిర్వహించన్నారు. స్వామివారి జన్మన క్ష త్రం స్వాతినక్ష త్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు ఇంద్రస్వామి స్వామివారికి సుప్ర భాతసేవ, నవకలశ స్నపన, తిరుమం జనసేవ, తోమాలసేవ, సహస్రనామార్చా నసేవ, మహా నివేదన శాత్తుమొరై, మహామంగళహారతి, తీర్థప్ర సాద విని యోగము, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం, ప్రాకారో త్సవం, తదితర పూజా కార్య క్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించను న్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయను న్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని అర్చకులు, ఆలయ నిర్వాహకులు తెలియచేశారు.


శ్రీలక్ష్మీనరసింహ స్వామి

# ఘనంగా బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

తాడిపత్రిటౌన్, మార్చి 16 ప్రభాతవార్త

తాడపత్రి పట్టణంలోని శ్రీనివాసపురంలో ప్లేనౌ తాడిపత్రి బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కేదార్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలోని అతిపెద్ద బాక్స్ క్రికెట్ టర్ఫ్ మైదానాన్ని తాడిపత్రిలో ఏర్పాటు చేశామని తాడిపత్రి క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం టోర్నమెంట్‌లో మొదటి మ్యాచ్ తాడిపత్రి జర్నలిస్టు టీం, లెజెండ్రీ టీం తలపడ్డాయి. ఈ టోర్నమెంట్‌కు 20 టీంలు దాకా పాల్గొంటున్నాయన్నారు. టోర్నమెంట్‌లో విజేతలకు మొదటి బహుమతి 12 వేలు, రెండో బహుమతి 5 వేల రూపాయలను అందచేయడం జరుగుతుందని ప్లే నౌ బాక్స్ క్రికెట్ నిర్వాహకులు కేదార్‌నాథ్‌రెడ్డి తెలిపారు.


మాట్లాడుతున్న నిర్వాహకులు

# వివాహాలకు హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మార్చి 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ఎస్‌ఎల్‌ఎన్ ఫంక్షన్‌హాల్, పెద్దపప్పూరులోని అశ్వత్థంలో ఆదివారం జరిగిన పలు వివాహాలకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.


వధూవరులను ఆశీర్వదిస్తున్న రమేష్‌రెడ్డి

# బార్సిలోనా ఈత పోటీలకు జిల్లాకు చెందిన స్విమ్మర్‌లు ఎంపిక

బళ్లారి, మార్చి16, ప్రభాతవార్త; ఈనెల 17వ తేదీ నుంచి 23వ తేదీ వరకు స్పెయిన్ దేశంలోని బార్సిలోనాలో జరిగే ప్యారా స్విమ్మింగ్ వరల్డ్ సిరీస్ ఈత పోటీలకు బళ్లారికి చెందిన గోపీచంద్, సాయినిఖీల్ ఎంపికయ్యారు. గోపీచంద్ ఇప్పటికే 2022లో ఏషియన్ ప్యారా స్విమ్మింగ్‌లో 6, 7 స్థానాలు పొందారు. 2017 నుంచి 2024 వరకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ ఈత పోటీల్లో పాల్గొని మొత్తం 36 బంగారు, 12 వెండి పతకాలు సాధించారు. సాయినిఖీల్ కూడా 2015 నుంచి 2024 వరకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ ఈత పోటీల్లో పాల్గొని మొత్తం 16 బంగారు, 18 వెండి, 2 కంచు పతకాలను పొందారు. ప్యారా కమిటీ ఇండియా వారు ఈ ఇద్దరు క్రీడాకారుల్ని ఎంపిక చేశారని, శిక్షకులు రజనీలక్క, శరత్ గాయంక్‌వాడ్ లు తెలిపారు. బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జిల్లా ఎస్పీ డా. శోభారాణి, జెడ్పీ సీఈఓ మహమ్మద్ హ్యారీస్ సుమైర్, ఏడీసీ మహమ్మద్‌జుబేర్, జిల్లా యువన బలీకరణ, క్రీడాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.గ్రేషి తదితరులు అభినందనలు తెలిపారు.


బార్సిలోనాలో జరిగే స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన బళ్లారి ఈత క్రీడాకారులు గోపీచంద్, సాయినిఖీల్

# ఒకే వ్యక్తికి రెండు రాష్ట్రాల మరణ ధ్రువీకరణ పత్రాలు
## - వంచనకు పాల్పడిన వారిపై చర్యకు డిమాండ్

బళ్లారి, మార్చి16, ప్రభాతవార్త; అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం బూదగవి గ్రామానికి చెందిన కురుబ జయమ్మ 2022 సెప్టెంబర్ 2న కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా కంప్లీ తాలూకా కంప్లీ కొట్టాల గ్రామంలో అనారోగ్యంతో మరణించారు. ఆమె కుటుంబ సభ్యులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జయమ్మ కుటుంబ సభ్యులు తిరిగి ఆంధ్రప్రదేశ్‌లోని ఉరవకొండ తాలూకా బూదగవి గ్రామ పంచాయతీ కార్యాలయంలో డెత్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా, అక్కడి అధికారులు జయమ్మ బూదగవిలోనే మరణించినట్లుగా మరో డెత్ సర్టిఫికెట్‌ను జారీ చేశారు. దీంతో ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు ప్రాంతాల్లో మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయి. ఈ విషయాన్ని గ్రామంలో స్థానికంగా ఉండే వనిత అనే మహిళ గుర్తించి బళ్లారి జిల్లాధికారికి, అనంతపురం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం బూదగవి గ్రామ పంచాయతీ జారీ చేసిన డెత్ సర్టిఫికెట్‌ను అధికారులు రద్దు చేశారు. అయితే తప్పుడు డెత్ సర్టిఫికెట్ జారీ చేసిన అధికారిపై ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై వనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో నేరం చేసిన అధికారుల్ని నేరుగా దోషులుగా గుర్తించి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేస్తోంది. ఓటర్ కార్డులోనూ అస్పష్టతలు, జయమ్మకు సంబంధించి ఓటర్ గుర్తింపుకార్డు, రేషన్‌కార్డు కూడా రెండు రాష్ట్రాల్లో ఉన్నట్లు వనిత ఫిర్యాదులో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్-కర్ణాటక రాష్ట్రాల్లో రెండు వేర్వేరు ఓటర్ గుర్తింపు కార్డులు ఉన్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని భారత ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇలాంటి అక్రమాలు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. రెండు రా ష్ట్రాల్లో ఓటర్ ఐడీ, రేషన్‌కార్డు ఎలా జారీ అయ్యాయనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. ఇప్పటికే తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం జారీ అయినట్లు తేలినా, సంబంధిత అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, అధికార యంత్రాంగంపై అనుమానాలకు తావిస్తోందన్నారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వనిత డిమాండ్ చేస్తున్నారు.


ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకున్న జయమ్మ కుటుంబ సభ్యులు

# మంచినీటి సమస్య పరిష్కారానికి 35 లక్షల రూపాయలతో పనులు ప్రారంభం


బోరు బావి తవ్వేందుకు పూజలు చేస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్


దేవుని చిత్రపటాలకు పూజ చేస్తున్న మంత్రి సత్తి కుమార్ యాదవ్

బత్తలపల్లి, మార్చి 16 ప్రభాతవార్త

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మంచినీటి సమస్యలు రాకుండా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం బత్తలపల్లి మండల కేంద్రంలో పెరుగుతున్న నీటి సమస్యను దృష్ఠి లో ఉంచుకుని, మండల ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందిం చేందుకు బత్తలపల్లి జడ్పిటిసి కోటి సుధా 35 లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులను కేటాయించారు. ఈ నిధుల తో మండల వ్యాప్తంగా బోరుబావులు, పంపుసెట్లు, పైపులైన్లు ఏర్పాటు చేయ డానికి చర్యలు తీసుకున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా, బత్తలపల్లి గ్రామంలోని ధర్మవరం రోడ్డు వద్ద 5 లక్షల రూపాయల వ్యయం తో ఏర్పాటు చేసిన బోరుబావి పనులను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకు మార్ యాదవ్ అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్ర తినిధులు, గ్రామ పెద్దలు, మండల అధికారులు, గ్రామస్థులు పాల్గొ ని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లా డుతూ, ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. ముఖ్యంగా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎప్పుడూ ముందుండే విధంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. జడ్పిటిసి కోటి సుధా మాట్లాడుతూ మండల ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేలా పలు అభివృద్ధి కార్యక్ర మాలను చేపడుతున్నామన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచు కొని మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బీజేపీ నాయకులు కోటి సూర్యప్రకాష్ బాబు, ఉపసర్పంచ్ కోటి గోపినాథ్, కప్పల సుదర్శన్ , వసంతపురం రమేష్, కడియాల కొండా , పరశురాం బాబు, సాకె గోపాల్ ,వడ్డే తిరుపతయ్య ,కప్పల రవి ,శేఖర్ , కోటి సురేష్, విశ్వనాథ్ ,గంగాధర్,రాము, కడియాల రామాంజి, ప్రకాష్, ధర్మవరం పట్ట ణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, షాకే ఓబులేష్, బిజెపి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్, మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, వరిమ దుగు అమర్నాథ్ రెడ్డి, దోలా రాజారెడ్డి, డి.చెర్లోపల్లి నారాయణ స్వామి, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, కుంచపు నరప్పా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తాం

## - గత ఐదేళ్లలో మైనార్టీలకు ఉన్న పథకాలన్నీ ఎత్తివేశారు
## - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి


ఉపవాస దీక్షలను విరమింపజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్


ఇఫ్తార్ విందును ముస్లిం సోదరులకు అందిస్తున్న ఎమ్మెల్యే


ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త

గతంలో ముస్లిం సోదరులకు రంజాన్ వచ్చిందంటే పండుగ ఘనంగా చేసుకునే విధంగా తోఫా ఇచ్చేవారని.. అయితే గత ఐదేళ్లలో దానిని రద్దు చేశారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రంజాన్ తోఫా తిరిగి ప్రారంభిం చాలని ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గుల్జర్‌పేట లోని మసీదులో టిడిపి మైనార్టీ నాయకుడు ఖలందర్, ఆజాద్‌నగర్‌లో టిడిపి నాయకుడు నూర్‌మ హమ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందు కార్యక్రమాలలో ఆయన పాల్గొ న్నారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారిచేత ఉపవాస దీక్షలో విరిమిం పజేశారు. ఆ తర్వాత ముస్లిం సోదరులకు స్వయంగా ఆయన భోజనం వడ్డించారు. వారితో కలిసి భోజనం కూడా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడు తూ..రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని నగరంలో హిందువులు, ముస్లింలు ఒకరికొకరు సహకరించుకుంటూ జీవనం సాగిస్తు న్నారన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం మారు తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్య మంత్రి చంద్రబాబుకు ముస్లిం సోదరులు అంటే ప్రత్యేకమైన అభిమానం ఉందని అన్నారు. అందుకే రంజాన్‌కు వారం ముందే మసీదుల్లో మరమ్మ తులు మౌలిక వసతులు కల్పనకు నిధులు ఇచ్చారన్నారు. నగరంలోని మసీదు ల్లో మౌలిక వసతుల కల్పన చేసే విధంగా మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు ఇచ్చామన్నారు. గత ఐదేళ్లలో ముస్లింలకు ఇచ్చే అనేక పథకాలు జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తర్వాతే మళ్ళీ ముస్లిం సోదరులకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించి వారి సంక్షేమం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలి పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, టీడీపీ మైనార్టీ విభాగ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిరాయతి గౌస్ మొహిద్దీన్, అనంతపురం కార్పోరేటర్ జనబలం బాబా, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుద్దీన్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, రియాజ్ టీడీపీ నాయకులు సికిందర్ టిడిపి మైనార్టీ నాయకులు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

## - ప్రతి ఒక్కరూ పొట్టి శ్రీరాములు బాటలో నడవాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 16 ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపుని చ్చారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటా నికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని అధికారికంగా జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయమ న్నారు. పొట్టి శ్రీరాములు కృషి తర్వాత ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కావడం, కర్నూల్‌ను రాజధానిగా పెట్టడం, ఆయన పేరున పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి జిల్లాలోనూ పొట్టి శ్రీరాములు విగ్రహం వుండడం తెలుగు రాష్ట్రం ఆయన చేసినటువంటి కృషిని గుర్తించిం దన్నారు. పొట్టి శ్రీరాములు కృషి వల్లనే ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పడిం దన్నారు. మహాత్మాగాంధీ ఇచ్చిన ఆలోచన, మార్గదర్శకంలో చూపించిన బాటలో నడిచిన మహాత్ముడు పొట్టి శ్రీరాములు అని, ఆయనని మహాత్మా పొట్టి శ్రీరాములు అని పిలవాలని వుందన్నారు. ప్రజల కోసం దేశానికి లేదా రాష్ట్రానికి, తెలుగుభాష వారి కోసం ప్రాణాలను పొట్టి శ్రీరాములు త్యాగం చేశారన్నారు. పొట్టి శ్రీరాము లు తెలుగు మాట్లాడే వారం దరికీ ఒక రాష్ట్రం వుంటే బాగు ంటుందని,వారికి ప్రభుత్వ పథకాలు అందించ వచ్చని ఎంతో చిత్తశుద్ధి ఆలోచి ంచి దానికి కృషి చేశారన్నారు. అధికారు లు, ప్రజాప్రతినిధు లు ఆయన కృషిని గుర్తించి ఆయన బాటలో నడవాలన్నా రు. ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్రాన్ని, జిల్లాని అభివృద్ధి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, డిపిఎం ఆనంద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయకుమార్ బాబు, డ్వామా పిడి సలీమ్‌బాష, ఐఅండ్‌పిఆర్ డిపిఆర్ఓ గురుస్వా మిశెట్టి, కలెక్టరేట్ ఏఒ అలెగ్జాండర్, పిఆర్ ఎస్ఇ జహీర్‌అస్లాం, ఆర్కియాలజి ఎడి రజిత, పర్యాటక శాఖ సిబ్బంది దీపక్, ఇంటాక్ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, వై.సూర్య నారాయణ రెడ్డి, ఏపి నాయిబ్రా హ్మణ సంఘం చైర్మన్ ఆది నారాయణ, రజక కార్పోరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, జనసేన నాయకు డు ఈశ్వర్, వాల్మీకి రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ తలారి కుల్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల కేంద్రాలను పరిశీలించిన జిల్లా అబ్జర్వర్ సుబ్బారావు


పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అబ్జర్వర్ సుబ్బారావు


ఏసి గోవింద నాయక్‌తో పరీక్షల ఏర్పాట్లపై ఆరా తీస్తున్న అబ్జర్వర్ సుబ్బారావు

అనంతపురం న్యూటౌన్, మార్చి 16 ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షల జిల్లా అబ్జర్వర్ సుబ్బారావు ఆదివారం అనంతపురంకు చేరుకున్నారు. ఏసీ గోవింద నాయకతోపాటు ఆయన అనంతపురం పట్టణంలో శ్రీ పొట్టి శ్రీరాములు నగరపాలక బాలుర ఉన్నత పాఠశాల, శారద నగరపాలక బాలికల ఉన్నత పాఠశాల లో ని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అబ్జ ర్వర్ మాట్లాడుతూ.. రెండు పరీక్షల కేంద్రాలను పరిశీలిం చడం జరిగి ందని, అక్కడ అన్ని విధాలుగా సెంటర్లు బాగున్నాయన్నారు. విద్యా ర్థుల గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని విద్యా ర్థులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షలు రాయడానికి వచ్చే రోజుల్లో నూనె పదార్థాలతో చేసిన అల్పాహారం తీసుకోకూడదని సూచించారు. అదేవి ధంగా ఓఎంఆర్ షీట్, ఆన్సర్ షీట్‌లు మనదా, కాదా అని ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకొని, 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదివిన తర్వాత ప్రశాంతం గా సమాధానాలు రాయాలన్నారు.

అంతేకా కుం డా సమాధానాలు క్షుణ్ణంగా, క్లారిటీగా, నీటిగా రాయాలని విద్యా ర్థులకు సూచించారు. విద్యార్థులు తమ సెల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రినిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్ల కూడ దని సూచించారు. అదేవిధంగా సిఎస్, డిఓలు ఉదయం 7:30 గంటల కు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఇన్విజి లేటర్లు 8 గంటలకు చేరుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా సిఎస్, డిఓలు, ఇన్విజిలేటర్లు, స్క్వాడ్ బృం దాలు తమ సెల్ ఫోన్‌లను పరీక్ష కేంద్రం లోకి తీసుకెళ్లకూడదన్నారు. సిఎస్ మాత్రం తమ సెల్ ఫోన్‌ను హెచ్‌ఎం రూంలో పెట్టి అత్యవసరం అయితే హెచ్‌ఎం రూము నుండి ఉన్న తాధికారులకు సమాచారం అందించాలన్నారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్న పత్రాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించి విద్యార్థులకు అందజేయాల న్నా రు. విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు జాగ్రత్త గా ఉండాలన్నారు. విద్యార్థులు మంచి వాతా వరణం లో పరీక్షలు రాయ డానికి అన్ని మౌలిక వసతులు కల్పించాలని సిఎస్, డిఓలను ఆదేశించారు. ఆ తర్వాత కె.ఎస్.ఆర్ స్కూల్‌కు వచ్చి అక్కడ పరీక్షలకు సంబంధి ంచిన వివరా లను ఏసిని అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఘటన లకు చోటు లేకుండా పరీక్ష లను విజయవంతం చేయాలని ఆదేశించారు.

# అభిషేక్ కుమార్ అమరజీవి సేవలు చిరస్మరణీయం

## - జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్


అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జేసీ

పుట్టపర్తి ,మార్చి 16, ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చేస్తున్నారని జిల్లా కనీస కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుక లను పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ సారథి, పర్యాటక శాఖ మేనేజర్ ప్రతాప్ రెడ్డి , కలెక్టరేట్ ఏవో వెంకటనారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ అన్ని విభాగాల సూపరిటెండెంట్ లు ఉద్యోగ సిబ్బంది వివిధ శాఖలకు చెందిన పలువురు అధికారులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి, తన ప్రాణాల సైతం త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. తన భార్య,బిడ్డ చనిపోవడంతో జీవిత సుఖాలపై విరక్తి చెంది, తన ఉద్యోగానికి రాజీనామా చేసి, గాంధీజీ మార్గదర్శకంలో పనిచేసేందుకై సబర్మతి ఆశ్రమానికి చేరి ఆశ్రమ బాధ్యతలు నిర్వహించి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లిన స్వాతంత్ర పోరాటం చేసిన గాంధేయవాది పొట్టి శ్రీరాములు అని జిల్లా జాయింట్ కలెక్టర్ పేర్కొన్నా రు. ఒక సందర్భంలో "మహాత్మా గాంధీ అమరజీవి గురించి మాట్లాడు తూ నాకు పొట్టి శ్రీరాములు లాంటి 11 మంది అనుచరులు ఉంటే నేను ఒక సంవత్స రంలో బ్రిటిష్ పాలన నుండి స్వేచ్ఛ పొందుతానని" చెప్ప డం జరి గిందని జాయి ంట్ కలెక్టర్ గు ర్తు చేశారు. మద్రాసు రాజ ధా నిగా ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో తెలుగువారి బాధలపై ఉద్యమి ంచి భాషా ప్రయుక్త రాష్ట్రం కావాలని ఉద్యమించి చివరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి పొట్టి శ్రీరాములు అమరులయ్యారని వీరి మరణాంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింద న్నారు. డిఆర్ఓ విజయ సారథి మాట్లాడు తూ భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం వల్ల 1 అక్టోబర్ 1953న కర్నూల్ లో రాజధానిగా తెలుగు మాట్లాడే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఆ తర్వాత తెలంగాణ అని పిలవబడే హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే జిల్లాలో ఆంధ్ర రాష్ట్రం తో విలీనం చేయబడి ఆంధ్రప్రదేశ్గా ఏర్పడినట్లు డి ఆర్ ఓ తెలిపారు.

# లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్


జిల్లా కలెక్టర్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న అర్చకులు


జిల్లా కలెక్టర్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న అర్చకులు

కదిరి, మార్చి 16 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామిని జిల్లా కలెక్టర్ టిఎస్.ఛేతన్ ఆదివారం దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆలయానికి చేరుకోగా ఆలయ ఉప కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ఏవి.నరసింహాచార్యులు జిల్లా కలెక్టర్‌కు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని రంగనాయక మండపంలో స్వామివారి ప్రత్యేక పూజల్లో జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. స్వామివారి తీర్థప్రసాదాలను, స్వామివారి చిత్రపటాన్ని బహుకరి ంచి ఆశీర్వచనాలు పలికారు. కలెక్టర్‌కు అర్చకులు శేష వస్త్రం కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డిఓ వివిఎస్ శర్మ, తహశీల్దారు మురళీకృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శప్రాయం - జిల్లా ఎస్పీ వి.రత్న



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ

పుట్టపర్తి (కల్చరల్), మార్చి 16, ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శప్రాయమని జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.రత్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరా ములు అన్నారు. ఆంధ్రుల కొసం అహర్నిశలు శ్రమించి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పొ ట్టిశ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీతో పాటు , ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు , ఆర్ ఐ మహేష్ ఇతర పోలీసు అధికారులు, ఏ ఆర్ సిబ్బంది పాల్గొన్నారు

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

## - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 16 ప్రభాతవార్త

సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరి ష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట లోని రెవెన్యూ భవనంలో సోమవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందచేయాలని సూచిం చారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జె.సి


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, మార్చి 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని కోర్టు కు ఎదురుగా పెన్ననర్ల సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ప్రారం భించారు. వేసవికాలాన్ని దృష్టిలో వుంచుకుని ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా పెన్ననర్ల సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దాదాపుగా మూడు నెలల పాటు దాహార్తులకు మినరల్ వాటర్ అందచేయనున్నారు. ఈ కార్యక్రమంలో పెన్ననర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు సత్యప్రసాద్‌రెడ్డి, సంగటి వీరారెడ్డి, హనుమం తురెడ్డి, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి ఆర్థిక సాయం

## - వైఎస్ఆర్‌సిపి దాసరి వెంకట రమణ


ఆర్థిక సాయం అందిస్తున్న వైఎస్ఆర్‌సిపి దాసరి వెంకట రమణ

శింగనమల, మార్చి 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన ఎం.చిన్న ఎర్రన్న, లక్ష్మక్క కుమారుడు నాగార్జున వివాహం సందర్భంగా ఆదివారం నాగల గుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకట రమణ వధువుకి మం గళసూత్రం రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో జరుగుతన్న వివాహానికి హాజరైన నూతన వధువరులను ఆయన ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం నిండు నూరేళ్ల సుఖ సంతోషాతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్న జలాలపురం కృష్ణ, అనంతగిరిరెడ్డి, శరత్, మల్లి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించండి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్


మాట్లాడుతున్న సిపిఐ నేతలు

శింగనమల, మార్చి 16 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉపాధి ప నుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని సీలేపల్లి గ్రామంలో సిపిఐ నేతల గ్రామ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ.. గత 10 రోజు లుగా మండల వ్యాప్తంగా సిపిఐ సమావేశాలు నిర్వహించిన సందర్భంగా చా లా మంది ఉపాధి కూలీలు తమ బిల్లులు చాలా రోజుల నుంచి మంజూరు కాలేదని మా దృష్టికి తెచ్చారన్నారు. కావునప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే కూలీల ఖాతాల్లోకి జమా చేయాలన్నారు. నూతన కమిటీ శాఖ కార్యదర్శి చెన్నప్ప, సహాయ కార్యదర్శి తాతయ్య 9 మంది కమిటీ సభ్యుల ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత మండల కార్యదర్శి మధు, రైతు సంఘం మండల కార్యదర్శి భయన్న, నాగరాజు, అజయ్, ప్రభాకర్, నాయణస్వామి, లక్ష్మి నారాయణ, గంగమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు.

---

ఉమ్మడి జిల్లా ప్రొబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశాలతో కదిరి ఎక్సైజ్ ప్రొబిషన్ పరిధిలోని తలుపుల మండలం వేముల పల్లి, కుర్లి, చంద్రనాయక్ తాండా, గాండ్లపెంట మండలంలోని చెరుముందర తాండ, మరవతాండాలలో నవోదయం 2.0 కార్యక్రమం గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాటుసారా నిర్మూలన గురించి నవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా తమవంతు కృషి చేయాలని గ్రామస్తుల సమక్షంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎక్సైజ్ సిఐ శ్రీధర్, దత్తాత్రేయ, సిబ్బంది, స్థానిక సర్పంచు, విఆర్ఓ, పంచాయితీ కార్యదర్శులు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# నాటుసారాతో ప్రాణాలకు హానికరం

## - జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ హరికృష్ణ


మాట్లాడుతున్న జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ హరికృష్ణ

కదిరి, మార్చి 16 ప్రభాతవార్త

నాటుసారా ప్రాణాలకు హాని చేస్తుందని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు నాటుసా రా తయారు చేయడం, సేవిం చడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ హరికృష్ణ పేర్కొన్నారు. ఆదివారం

# సూఫర్ సిక్స్ ఫథకాలను తక్షణమే అమలు చేయాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్


మహాసభలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్


పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

పెద్దవడుగూరు, మార్చి 16 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకమునుపు ప్రజలకు వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని షాదీఖానాలో ఆదివారం సిపిఐ మండల మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలైన రైతులకు అన్నదాత సుఖీభవ, ప్రతివిద్యార్థికి సంవత్సరానికి 15 వేలు, ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము, నిరుద్యోగభృతి నెలకు 3 వేల రూపాయలు విడుదల పథకాలు అర్హులందరికీ అందిస్తామని ఇంతవరకు వాటిపై దృష్టి సారించలేదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. అలాగే ఉద్యాన రైతుల పరిస్థి తి అదే విధంగా వుందన్నారు. ఖరీఫ్‌లో రైతులు నష్టపోవడం జరిగిందని, రబీలో కూడా జిల్లా వ్యాప్తంగా అన్ని పంటలు కూడా రైతులు ఆశించే స్థాయిలో దిగుబడి రాక అప్పులపాలై చాలామంది రైతులు ఆత్మహ త్యలు చేసుకుం టున్నారన్నారు. వీటిపై ప్రభుత్వాలు దృష్టి సారించడం లేదన్నారు. జిల్లాలో వేరుశనగకు మార్కెట్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి కూడా చాలా అధ్వానంగా వుందని యాడికి కాలువకు నీళ్లు ఇచ్చి ఆదుకున్న పాపాన పోలేదన్నారు. ఉపాధి పథకం దుర్వినియోగమై వుతోందన్నారు. మరోపక్క కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధులు తగ్గించి ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే పనిలో భాగంగా ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో కోతలు పెట్టడం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చూడ తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమ ంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గస భ్యులు ఏ.రాజారెడ్డి, తాడిపత్రి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడుయాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు వడుగూరు నారాయణ, సిపిఐ తాడిపత్రి పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, గుత్తి మండలకార్యదర్శి రాందాసు, గుత్తి పట్టణ కార్యదర్శి రాజు, సిపిఐ నాయకులు హుస్సేన్ పీరా,రంగస్వామి, రంగనాయకులు ,సుధాకర్, గౌడ్, ఆదినారాయణ, కిరణ్, నారాయణస్వామి, అల్లాబకాష్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి బోనాలు



ఆలయం వద్ద భక్తులు

← పెద్దమ్మతల్లికి పూజలు నిర్వహించిన దృశ్యం

యల్లనూరు, మార్చి 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పాతపేటలో వెలసిన పెద్దమ్మతల్లికి కోన ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం బోనాలు సమర్పించారు. అలాగే అమ్మవారికి గండదీపం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిచ్చి అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయం ప్రాంతం కిక్కిరిసిపోయింది.